ప్రజాశక్తి

గురువారం 15 జూన్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

మందకొడిగా పట్టాల పంపిణీ



- సిఎం ఆదేశించినా పూర్తికాని ప్రక్రియ
- రాజధానిలో లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనలో జాప్యం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ మందకొడిగా సాగుతోంది. గతనెల 26న ఇళ్ల పట్టాల పంపిణీని సిఎం జగన్ తుళ్లూరు మండలం వెంకటపాలెంలో ప్రారంభించారు. వారంలోగా పట్టాల పంపిణీని పూర్తి చేయాలని అదేరోజున అధికారులను సిఎం ఆదేశించారు. వచ్చే నెల 8వ తేదీన ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తానని, అప్పటికి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సిఎం ఆదేశించి మూడు వారాలు దాటినా ఇప్పటి వరకు పట్టాల పంపిణీ పూర్తి కాలేదు. గత 20 రోజుల్లో 30,500 మందికే పట్టాలను అందించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇంకా 20,293 మందికి పట్టాలు పంపిణీ చేయాల్సిఉంది.

సిఆర్‌డిఎ పరిధిలోని ఆర్-5 జోన్‌తో పాటు గృహనిర్మాణాలకు కేటాయించిన ఎస్-3జోన్‌లో కూడా భూములలో పేదలకు ఇళ ▶ 2లో



ఇళ్లు దగ్ధమైన ప్రదేశం.. సజీవ దహనమైన చిన్నారి మృతదేహం (ఇన్‌సెట్)

అగ్ని ప్రమాదంలో బాలిక సజీవ దహనం

పల్నాడు జిల్లా పెదపాలెంలో 15 ఇళ్లు దగ్ధం

ఒక్కో కుటుంబానికి రూ.లక్ష పరిహారం

కెవిపిఎస్ డిమాండ్ - బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి - అచ్చంపేట


పరామర్శిస్తున్న నాయకులు

మండలంలోని పెదపాలెం ఎస్సీ కాలనీలో అగ్ని ప్రమాదం వాటిల్లగా 15 ఇళ్లు దగ్ధమైన ఘటనలో బాధిత కుటుంబాలకు పరిహారంగా ఒక్కో కుటుంబానికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవిబాబు డిమాండ్ చేశారు. ఘటనా స్థలిని నాయకులు బుధవారం రాత్రి పరిశీలించి బాధితులతో మాట్లాడారు. సజీవ దనహనమైన కుటుంబంతో మాట్లాడి ఓదార్చారు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించే పేద కుటుంబాలు ప్రస్తుత ప్రమాదంతో కట్టుబట్టలతో మిగిలాయని ఆవేదన వెలిబుచ్చారు. బాధితులకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం అందించడంతోపాటు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. పరామర్శించిన వారిలో హనుమంతరావు ఆర్.పెదవెంకటేశ్వర్లు, అశోక్ ఉన్నారు.


ఆర్.నారాయణమూర్తిని సత్కరిస్తున్న వీసీ తదితరులు

విద్య, వైద్యం అందరికీ అందాలి

యూనివర్సిటీ చలనచిత్రంపై వర్సిటీ విద్యార్థులతో ఇంటరాక్షన్‌లో ఆర్.నారాయణమూర్తి

వార్త మెయిన్‌లో

విద్యుత్ ఛార్జీల పెంపునకు నిరసనగా నేడు రౌండ్‌టేబుల్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీలు, ట్రూ ఆఫ్ ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచడానికి నిరసనగా ఈ నెల 15న ఉదయం 10 గంటలకు బ్రాడీపేట సిపిఎం జిల్లా కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి అల్లాడుతున్న సామాన్యులపై నేడు వివిధ రకాల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు వేయడం సరికాదని విమర్శించారు. సమావేశానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు హాజరై తమ అభిప్రాయాలను తెలపాలని, ఉద్యమాల్లో కలిసి రావాలని కోరారు.

సివిల్ సర్వీసెస్ లక్ష్యం

ఇఎపిసెట్, 7వ ర్యాంకర్ మణీందర్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు



ఇంజినీరింగ్ కాలేజీల్లో ప్రవేశానికి నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఇఎపిసెట్-2023 ఫలితాల్లో గుంటూరుకు చెందిన యక్కంటి ఫణి వెంకట మణీందర్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు సాధించారు. మణీందర్‌రెడ్డి రైతు కుటుంబానికి చెందిన వారుకాగా ఆయన తల్లిదండ్రులు అనురాధ, శ్రీనివాసరెడ్డి ప్రకాశం జిల్లాకు చెందిన వారు. మణీందర్‌రెడ్డి చదువు కోసం వీరు ప్రకాశం జిల్లా నుంచి గుంటూరు వచ్చి ఇక్కడే ఉంటున్నారు. మణీందర్‌రెడ్డి ప్రాథమిక విద్య నగరంలోని వివిధ పాఠశాల్లో పూర్తి చేయగా, 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ భాష్యం విద్యా సంస్థల్లో చదివారు. పదో తరగతిలో కోవిడ్ నేపథ్యంలో ఉత్తీర్ణుడు కాగా, ఇంటర్‌లో 976 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా మణీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఐఐటి బొంబాయిలో ఇంజినీరింగ్ పూర్తి చేయాలని, ఆ తర్వాత సివిల్ సర్వీసెస్‌లోకి వెళ్లాలని తన లక్ష్యమని చెప్పారు.

ఇదిలా ఉండగా ఇంజినీరింగ్ విభాగంలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన అడ్డగడ వెంకట శివరాం 153.9 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించాడు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్

తట్టును పూర్తిగా నిర్మూలించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నరసరావుపేట

తట్టు వ్యాధిని జిల్లాలో పూర్తిగా నిర్మూలించాలని, ఆ దిశగా ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని వైద్యారోగ్య శాఖాధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. మీజిల్స్ రూబెల్లా ఎలిమినేషన్ డిసెంబర్ 2023 అంశంపై జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం నిర్వహించారు. సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించగా జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన మీజిల్స్, రూబెల్లా కేసులు, ▶ 2లో


సమావేశంలో మాట్లాడుతున్న వి.శివనాగరాణి, ఇతర నాయకులు

పనైనా, ఉద్యోగమైనా చట్టం ఉన్నంత వరకే

- ఉపాధి హామీని రక్షణ ఉద్యమాలకు ఉద్యోగులూ అండగా నిలవాలి
- పనుల్లో నాణ్యత పెంచి అవినీతిని అరికట్టాలి : వ్యవసాయ కార్మిక సంఘం
- 1, 2 తేదీల్లో యడ్లపాడులో ఆరు జిల్లాల ప్రాంతీయ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఉపాధి హామీ పనుల్లో అవినీతి కూలీలకు తీవ్ర నష్టమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శివనాగరాణి ఆందోళన వెలిబుచ్చారు. దొంగ మస్టర్లు వేయడం, పని సరిగా చేయకున్నా వేతనాలు చెల్లించటం, తదితర రూపాల్లో అనేకచోట్ల అవినీతి జరుగుతున్నట్లుగా తమ దృష్టికి వచ్చిందని అన్నారు. సంఘం పల్నాడు జిల్లా కమిటీ సమావేశం స్థానిక పుతుంబాక భవన్‌లో బుధవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ▶ 2లో

మా ఏపి లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-తెనాలి

మూవీ ఆర్ట్స్ అసోసియేషన్(మా) ఏపి ఆవిర్భావ దినోత్సవాన్ని అధ్యక్షులు దిలీప్ రాజా అధ్యక్షతన బుధవారం స్థానిక సుల్తానాబాద్‌లోని రత్నా ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ సందర్భంగా దిలీప్‌రాజా మాట్లాడుతూ మా ఏపి ఆవిర్భవించి ఐదు సంవత్సరాలు పూర్తయ్యిందన్నారు. ఈసందర్భంగా రూపొందించిన లోగోను ఆవిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకట్, కనపర్తి మధుకర్, రావి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

పనైనా, ఉద్యోగమైనా చట్టం ఉన్నంత వరకే

(మొదటి పేజీ తరువాయి)

కె.రోశయ్య అధ్యక్షత వహించగా శివనాగారాణి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద చేపట్టే పనుల్లో నాణ్యత పెంచేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే ఈ చట్టాన్ని దెబ్బతీయడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీవ్రంగా యత్నిస్తోందని, బడ్జెట్లో నిధులు కోత అందులో భాగమని చెప్పారు. జాతీయ స్థాయిలో నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టంతోపాలు అనేక కఠిన నిబంధనలు తెచ్చి కూలీలను పొమ్మనుకుండా పొగబెట్టినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో చట్టం రక్షణకు కూలీలు మేట్లు ఐక్యం కావాలని, వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు సైతం ఈ పోరాటాల్లో కలిసి రావాలని, చట్టం ఉన్నంత కాలమే వారికీ ఉద్యోగాలు ఉంటాయనే విషయాన్ని గుర్తించాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వరరెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 1, 2 తేదీల్లో ఆరు జిల్లాల ప్రాంతీయ శిక్షణ తరగతులను యడ్లపాడులో నిర్వహించనున్నామని, వీటి జయప్రదానికి అందరూ సహకరించాలని కోరారు. సమావేశంలో నాయకులు కె.నాగేశ్వరరావు, బి.బాలకోటయ్య, చిన్నం హనుమాయమ్మ, బి.కోటమ్మ, బి.రామారావు పాల్గొన్నారు.

తట్టును పూర్తిగా నిర్మూలించాలి : కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

నివారణకు వ్యాక్సినేషన్‌పై సర్వేలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హర్షిత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం వైద్యారోగ్య శాఖ రూపొందించిన వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించి మాట్లాడుతూ చర్మంపై దద్దుర్లు, జ్వరంతో బాధపడుతున్న వారి వివరాలను తప్పనిసరిగా సేకరించాలని, కొత్తగా క్షయ వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి జిల్లా వైద్యాధికారులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. గర్భస్థ లింగ నిర్ధారిత, నిషేదిత చట్టాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నామని, రిజిస్ట్రేషన్లు, లైసెన్సులు లేకుండా ఆస్పత్రులు, ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు నడిపే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బి.గీతాంజలి, జిల్లా లెప్రసి ఎయిడ్స్ టిబి నివారణ అధికారి డాక్టర్ కె.పద్మావతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జి.చంద్రశేఖర్, డిప్యూటీ డెమో కె.సాంబశివరావు, డిపిఓ పి.రమణయ్య, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

విఐటి లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి లోని విఐటి యూనివర్సిటీలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.బుధవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ నిర్వాహకులు న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ తో కలిసి బుధవారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ ఎస్ వి కోటారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా 100 మందికి పైగా విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది రక్తదానం చేశారు. సామాజిక బాధ్యతతో రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన విద్యార్థులు,సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, డాక్టర్ కళ్యాణి పిన్నమనేని (న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ - డోర్నకల్, విజయవాడ) ,దయానంద్ గుంటి (చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్),హరిత పారుపల్లి, విద్యార్థులు, సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.



స్ఫూర్తిదాయకం చేగువేరా జీవితం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

విప్లవ వీరుడు చేగువేరా 95వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నాయకులు, విద్యార్థులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.సాయికుమార్, సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీను మాట్లాడుతూ ప్రపంచ మానవాళి విముక్తి కోసం భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా చేగువేరా పోరాడారని చెప్పారు. అమెరికన్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా ఆఖరి క్షణం వరకూ పోరాడిన ధీరుడని, కోట్లాది మంది యువత గుండెల్లో నిలిచిన గెరిల్లా యోధుడు చే గువేరా అని కొనియాడారు. చే ఒక గెరిల్లా విప్లవకారుడు, మనస్సున్న డాక్టర్, మహాకవి, గొప్ప రచయిత, ప్రాణమిచ్చే స్నేహితుడు, మిలటరీ వ్యూహకర్త, క్యూబా విముక్తి యోధుడు, చదరంగంలో గ్రాండ్ మాస్టర్, అన్నింటికీ మించి అమెరికా సామ్రాజ్యవాదులకు సింహస్వప్నం అని అన్నారు. చేగువేరా జీవితం యువతకు స్ఫూర్తి దాయకమని, ఆయన అడుగుజాడల్లో పయనించి సమసమాస స్థాపనకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.రాము, షేక్ సిద్దిక్, లోకేష్ దేవరాజ్, రవి, మస్తాన్, శ్యామ్ పాల్గొన్నారు.

పశు వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలి

ఏపీ గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం మండల మహాసభ డిమాండ్

ప్రజాశక్తి క్రోసూరు

క్రోసూరు పశువైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌ను వెంటనే నియమించాలని, ఏపీ గొర్రెల, మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తోట తిరుపతరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన క్రోసూరులోని ఆమంచి విజ్ఞాన కేంద్రంలో సంఘం మండల మహాసభ బుధవారం నిర్వహించారు. సభకు ఎనుముల బజారు అధ్యక్షత వహించగా తిరుపతిరావు మాట్లాడుతూ మండల కేంద్రంలో నాలుగు నెలల నుండి పశువైద్యుడు లేకపోవడంతో వైద్యం అందడం లేదని, మందులు, టీకాలు, పంపిణీ జరగడం లేదని చెప్పారు. దీనివల్ల పశువుల, గొఱ్ఱెలు, వ్యాధులకు గురై చనిపోతున్నాయని, వేలాది రూపాయలు పెట్టి ప్రైవేటు వైద్యుల్ని ఆశ్రయించిన ఫలితం ఉండటం లేదని చెప్పారు. ఊటుకూరు, పెరికపాడులో కొంతమంది ప్రభుత్వ భూములను, కాల్వ కట్టలను, ఆక్రమించి గొర్రెలను మేతకు రానీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వేసవిలో కుంటలు, వాగులు, ఎండిపోయి నీరు అందుబాటులో ఉండటం లేదని, జీవాలకు నీటి కోసం ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని చెప్పారు. స్కీము నీళ్ల కాల్వకు విడుదల చేయాలన్నారు. వైయస్సార్ పశు నష్టపరిహారం పథకాన్ని జనవరి నుండి రద్దు చేశాదరని, కొత్తగా ప్రవేశపెట్టిన బీమా పథకంలో ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పిందని తెలిపారు. గతంలో ఈ కంపెనీ అనేక క్లెయిములను ఇవ్వకుండా రైతుల్ని ఇబ్బంది పెట్టిందని అన్నారు. గొర్రె ఖరీదు మార్కెట్లో రూ.12-15 వేలుంటే బీమా పథకంలో రూ.6 వేలుగానే నిర్ణయించారని, దీన్ని కనీసం రూ.10 వేలకు పెంచాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రూ.200 కోట్ల వైయస్సార్ పశు నష్టపరిహారాన్ని వెంటనే విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.బాలకృష్ణ, జి.రవిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తిరుపతిరావు

నూతన కమిటీ ఎన్నిక

సంఘం మండల అధ్యక్షులుగా నన్నసాని శ్రీనివాసరావు, కార్యదర్శిగా నల్లగుంట్ల సురేష్, కమిటీ సభ్యులుగా ఆవుల ఏడుకొండలు, ఆర్.కాశయ్య, కుంభ ఏడుకొండలు, కందుల గంగయ్య, సైదా, మెట్టెల ఎర్రయ్య, తోకల ముసలయ్య ఎన్నికయ్యారు.

హాజీలకు మెరుగైన వసతులు : డిప్యూటి సిఎం అంజాద్ బాషా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

హాజ్ యాత్రీకులకు మెరుగైన వసతులు కల్పించామని డిప్యూటి సిఎం అంజాద్ బాషా పేర్కొన్నారు . బుధవారం రాష్ట్ర హజ్ కమిటి చైర్మన్ బద్వేలు షెక్ గౌసల్ అజాం తో కలిసి బసకేంద్రంలో నంబూరు సిరాజుల్ ఉలూం మదరసాలో వసతులపై సమీక్ష జరిపారు . హాజీలకు వంట తయారీ కేంద్రానికి వెళ్ళి వండుతున్న తీరు పరిశీలించారు. పదార్ధాల తయారీలో నాణ్యత ప్రమాణాల ఖచ్చితంగా పాటించాలన్నారు . పరిశుభ్రత విషయంలొ రాజీపడొద్దని హెచ్చరించారు . ప్రాంగణంలో ఎమ్మేల్యే మొహమ్మద్ ముస్తఫా ఏర్పాటుచేసిన చల్లని తాగునీటి పంపులు హజిలకు సంబధీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రశంసించారు. హజ్ కమిటీ సీఈవో ఎల్ అబ్దుల్ ఖాదిర్ నేతత్వంతో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నాయన్నారు . యంత్రాంగంతో పాటు నిత్యం హజిల సేవలో నిమగ్నమైన స్వచ్ఛంద సేవకులకు సలాం చెబుతున్నానని పేర్కొన్నారు.

ప్రపంచం రక్త దాన దినోత్సవం

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్,వెల్ఫేర్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కెవిఆర్ కెవిఆర్ ఎంకెఆర్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా ఖజీపాలెం సర్పంచ్ ప్రసన్నరాజు హాజరయ్యారు.



226 మంది రక్తదానం

సీనియర్ దాతలకు సత్కారం

ప్రజాశక్తి - నరసరావుపేట

రక్త దానం ప్రాణదానంతో సమానమని పల్నాడు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి సతీమణి ఉమాదేవి అన్నారు. బుధవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ సంయుక్తంగా చేపట్టిన రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు 226 మంది రక్తదానం చేశారు. 53 ఏళ్ల వయస్సులో 54 సార్లు రక్తదానం చేసిన నరసరావుపేట రూరల్ సిఐ భక్తవత్సలరెడ్డి, 21 సార్లు రక్తదానం చేసిన ఎఎన్ఎస్ కానిస్టేబుల్ ఎల్.శ్రీనివాసరావును, 6 సార్లు రక్తదానం చేసిన మహిళా కానిస్టేబుల్ ఐ కీర్తిని, 29 సార్లు రక్తదానం చేసిన గాయత్రి ఎలక్ట్రానిక్స్ యజమాని శ్రీనివాసరెడ్డిని సన్మానించారు. రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ జి.శోభారాణి, అదనపు ఎస్పీ (ఏఆర్) రామచంద్ర రాజు, ఎఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, ఆర్ఐలు పివిఎం శరత్‌బాబు వైస్ చైర్మన్ బి.మురళీ, డాక్టర్ సృజన, రామాంజనేయులు, జి.వీరారెడ్డి పాల్గొన్నారు.



మందకొడిగా పట్టాల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

స్థలాలు ఇచ్చేందుకు ప్రభుత్వం మొత్తం 25 లేవుట్లను ఏర్పాటు చేసింది. గుంటూరు జిల్లా పరిధిలో 11 లే అవుట్లలో 23,762 మంది, ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలో 14 లేఅవుట్లలో 27,031 మందికి స్థలాలు ఇవ్వాలని నిర్ణయించారు. ఇందుకోసం 80 వేల హద్దురాళ్ల తెప్పించారు. మొదటి దశలో ఆర్-5 జోన్‌లో లేఅవుట్లలో కొన్నింటిలో కనీస మౌలిక వసతులు పూర్తికాకపోవడం వల్ల కూడా పట్టాల పంపిణీలో జాప్యమవుతున్నట్లు తెలిసింది. ఆర్-5 జోన్‌లో కాకుండా అదనంగా ఎస్-3 జోన్‌లో తీసుకున్న 268 ఎకరాలకు సంబంధించిన లే అవుట్ల నిర్మాణం పూర్తికాలేదు. దీంతో దాదాపు 8 వేల మందికి ఇళ్ల స్థలాల పంపిణీ పూర్తి కాలేదని తెలిసింది. వీరిలో ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులు ఉన్నారు. మాస్టర్ ప్లాన్‌లోని ఎస్-3 జోన్‌లో పరిధిలోని బోరుపాలెం, పిచ్చుకలపాలెం, అనంతరం, నెక్కలు గ్రామాలలో పేదలకు ఇళ్ల స్థలాల నిమిత్తం తీసుకున్న 268 ఎకరాల్లో లే అవుట్‌ల నిర్మాణం పూర్తికాకపోవడం వల్ల ప్లాట్ల ఏర్పాటులో జాప్యమై లబ్ధిదార్లను లేఅవుట్ల వద్దకు తేవడంలో ఆలస్యమవుతోంది.

మొత్తం 25 లేఅవుట్లపరిధిలో 232 కిలో మీటర్ల పొడవున గ్రావెల్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతుల కోసం రూ.700 కోట్లు, 50,793 మందికి ఇళ్లనిర్మాణం నిమిత్తం రూ.1280 కోట్లు కేటాయించినట్టు అధికారులు తెలిపారు. మొత్తం 25 జగనన్న కాలనీలలో 50,793 మందికి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం ప్రభుత్వం మూడు ఆప్షన్లను లబ్ధిదారులకు కేటాయించింది. మొదటి ఆప్షన్‌లో సొంతంగా ఇల్లు కట్టుకుంటే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో విడతల వారీగా రూ.1.80 లక్షలు జమచేస్తారు. రెండో ఆప్షన్‌గా ఇంటి నిర్మాణానికి కావాల్సిన మెటీరియల్ అందించడంతో పాటు కూలీల ఖర్చును బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్టు అధికారులు తెలిపారు. మూడో ఆప్షన్‌గా ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వడంగా పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు ఇళ్ల పట్టాల పంపిణీ పూర్తికాకపోవడం వల్ల ఇంకా ఆప్షన్‌ల ఎంపిక ప్రక్రియ పూర్తి కాలేదు.

500 బస్తాల పిడిఎస్ బియ్యం స్వాధీనం

చేబ్రోలు మండలం నారాకోడూరు సెంటర్ వద్ద పట్టుబడ్డ వాహనం

ప్రజాశక్తి - చేబ్రోలు

అక్రమంగా రవాణా చేయుచున్న 500 బస్తాల రేషన్ (పిడిఎస్) బియ్యం స్వాధీనం చేసుకున్నారు. గుంటూరు ప్రాంతీయ నిఘా అమలు అధికారి తెలిపిన వివరాల ప్రకారం ..పేద ప్రజలకు పంపిణీ చేయవలసిన రేషన్ బియ్యాన్ని సేకరించి, నకిలీ బిల్లులతో ఇతర రాష్ట్రములకు అక్రమంగా రవాణా చేయుచున్నారని గుంటూరు రీజనల్ విజిలెన్సు ఎన్ఫోర్స్ మెంట్ ఎస్.పి. కె. ఈశ్వర రావు కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నాడు గుంటూరు విజిలెన్స్ అధికారులు, చేబ్రోలు మండలం నారాకోడూరు సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. తెనాలి వైపు నుండి గుంటూరు వైపుకు లోడ్ తో వస్తున్న లారీ జిజడ్10టివి 8711 ని ఆపి తనిఖీ చేశారు. అందులో ఉన్న సరుకు కి సంబంధించి బిల్లులను పరిశీలించగా, నడింపలికి చెందిన లలితా ట్రేడర్ యజమాని కారుమూరు సత్యనారాయణకు చెందినవిగా గుర్తించారు. ప్లాస్టిక్ బస్తాలలో పిడిఎస్ బియ్యం చెరుకుపల్లి మండలం నుండి గుజరాత్ రాష్ట్రమునకు అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఆ తర్వాత విజిలెన్సు అధికారులు చెరుకుపల్లి లో తనిఖీ నిర్వహించగా, ఎటువంటి లైసెన్స్ గానీ, వ్యాపార లావాదేవీలకు సంబందించిన రశీదులు కానీ, రికార్డు లు కానీ లేవు. కారుమూరు సత్యనారాయణ చెరుకుపల్లి, దాని చుట్టు పక్కల గ్రామాల నుండి సబ్సిడీ బియ్యం సేకరించి, నకిలీ బిల్లులతో అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. లారీ లోని 500 ప్లాస్టిక్ బస్తాలలో ఉన్న 250 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనపరచుకుని, కారుమూరు



సత్యనారాయణ పై 1955 నిత్యావసరాల చట్టం ప్రకారం 6(ఎ), క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిందిగా స్థానిక సి.ఎస్.డి.టి. ని విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. తేని ఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఎ. శ్రీహరి రావు, తహశీల్దార్ కె. నాగమల్లేశ్వరరావు, స్థానిక రెవెన్యూ అధికారి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వడదెబ్బకు ఒకరు మృతి



రాఘవేంద్ర గుప్త (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి-తెనాలి

వేసవి తీవ్రత ప్రజలను రోజు రోజుకూ తీవ్ర ఇబ్బం దులకు గురి చేస్తోంది. ఏకంగా మనుషుల ప్రాణాలనే హరిం చేస్తోంది. ఎండ తీవ్రతకు స్థానిక రామలింగేశ్వరపేట గాంధీ వీధికి చెందిన సూరే రాఘవేంద్ర గుప్త(58) మంగళవారం అస్వస్థతకు గుర య్యాడు. అతనిని కుటుంబ సభ్యులు తెనాలి జిల్లా వైద్య శాలకు తరలగించగా, మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి వైద్యుల సలహా మేరకు గుంటూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొం దుతూ ఆయన బుధవారం మృతి చెం దాడు. వడదెబ్బ కారణంగా అస్వస్థతకు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రభుత్వ వైద్యరంగం బలోపేతం : డాక్టర్ వై.షేక్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

వైసిపి పాలనలో ప్రభుత్వ వైద్యరంగం గతంలో ఎన్నడూ లేనివిధంగా గణ నీయం గా అభివృద్ధి చెందిందని వైసిపి డాక్టర్స్ విభా గం అధ్యక్షులు డాక్టర్ వై. షేక్ తెలిపారు. తాడేపల్లిలో పార్టీకేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన పార్టీ అనుబంధ విభా గాల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పేదవారికి ప్రభుత్వ ఆస్ప త్రిలో ప్రస్తుతం మెరుగైన చికిత్సలు అందు తున్నాయని డాక్టర్ షేక్ తెలిపారు.పార్టీ ప్రధాన కార్య దర్శి, ఎంపి వి.విజయసాయి రెడ్డి మాట్లా డుతూ పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గత నాలుగేళ్లలో 49 వేల మంది వైద్యులు, సిబ్బందిని వైద్యఆరోగ్యశాఖ ఆధ్వ ర్యంలో నియమించినట్లు వివరించారు. అలాగే



ఎంపి విజయసాయిరెడ్డిని కలిసిన డాక్టర్ వై.షేక్

ఆస్పత్రుల అభివృద్ధి, నూతేన వైద్య కళాశాలల ఏర్పాటును ఆయన ప్రస్తావించారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి-తెనాలి: చిరువ్యాపారిపై దాడికి పాల్పడిన ఘటనపై పట్టణ టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సేకరించిన వివరాల స్థానిక రజకచెరువు ప్రాంతానికి చెందిన రామాంజనేయులు చాకలి ఐలమ్మ పార్కు వద్ద రాగి జావ విక్ర యిస్తుంటాడు. ఈనెల 9న మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త, వైసిపి నాయకుడు డాక్టర్ మహ్మద్ రియాజ్‌ఖాన్ అతనిపై దాడి చేశాడు. విచక్షణా రహితంగా కొట్టడమే కాకుం డా, బెదిరించాడని బాధితుడు చెపుతున్నాడు. బాధితుడి భార్య పద్మావతి టూటౌన్ పోలీ సులకు పిర్యాదు చేసింది. పోలీసులు పట్టించు కోకపోవటం లేదని ఆరోపిస్తూ రామాంజ నేయులు కుటుంబ సభ్యులతో కలిసి నిరసన దీక్ష చేపట్టాడు. రియాజ్‌ఖాన్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ఈనెల 11న స్పందనలో సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో రియాజ్‌ఖాన్‌పై బుధ వారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

దిశా యాప్ పై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి - మంగళగిరి: మంగళగిరి పట్టణ పరిధిలోని ప్రజలకు దిశా యాప్ పై అవగాహన కల్పిస్తూ పట్టణ సిఐ బి అంకమ్మరావు ఆధ్వ ర్యంలో బుధవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళగిరి గౌతమబుద్ధ రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద పోలీస్ సిబ్బందితో కలి సి రోడ్డుకు ఇరువైపులా టెంట్లు ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. యువ తులు, మహి ళలు ఆపద సమయాల్లో పోలీసుల అత్యవసర సహాయం కోసం వారి మొబైల్ ఫోన్ల లో దిశ ఎస్ఓఎస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు.

మలబార్‌లో ఎగ్జిబిషన్ ప్రారంభం



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

స్థానిక లక్ష్మీపురంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంలో మైండ్ డైమండ్ షో ని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శనక్కాయల రాజ కుమారి బుధవారం ప్రారంభించారు. అలాగే ప్రత్యేక వజ్రావరణాల ప్రదర్శన కూడాఏర్పాటు చేశారు. అన్ని రకాల సంప్రదాయ ఆభరణా లతో పాటు ఆధునీక మోడల్స్‌ను కూడా షోరూ మ్‌లో అందుబాటులో ఉంచినట్లు షోరూం హెడ్ నదీర్ తెలిపారు. జూన్ 19 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది రమణారావు, అసిస్టెంట్ స్టోర్ హెడ్ కిరణ్,మార్కెటింగ్ మేనేజర్ గోపికరణలు పాల్గొన్నారు.

'ఫ్లెక్సీని వైసిపి పార్టీ వారే చించుకున్నారు'

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

ప్రశాంతతకు మారుపేరు అయిన పొన్నూ రు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా విష సంస్కృతికి వైసిపి నేతలు బీజాలు వేస్తు న్నారని పొన్నూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు ఆరోపించారు. పొన్నూరులోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లా డుతూ మండలంలోని పచ్చలతాడిపర్రులో వైసిపి ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీ ను ఆ పార్టీకి చెందినవారే చించుకొని, కావాలనే టిడిపి వారి పై గొడవకు దిగారని ఆరో పించారు. పట్ట పగలు పచ్చలతాడిపర్రు సెంటర్ లోని టిడిపి జెండా దిమ్మెను పలుగులతో పగల గొట్టి కులం పేరుతో దుర్భాషలాడి, నానా బీభ త్సం సృష్టిం చారని అన్నారు. ఈ అరాచకాన్ని ప్రశ్నిం చడానికి వెళ్లిన పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావుపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి పోలీసు వారి ముందే ద్విచక్ర వాహనంతో హత్య ప్రయత్నం చేశారని



పొన్నూరులోని టిడిపి కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

అన్నారు. నియోజకవర్గంలో ఇటువంటి అరాచకాలు పునరావృతం కాకుండా దోషులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షిం చాలని కోరారు. సమావేశంలో పచ్చలతాడిపర్రు టిడిపి ప్రెసిడెంట్ వై.శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ ఎస్.శ్రీనివాసరావు, పొన్నూరు, చేబ్రోలు మండల టిడిపి అధ్యక్షులు బి. బాబు రావు, ఎం.వెంకటరామరాజు, పొన్నూరు నియో జకవర్గం పోల్ మేనేజ్మెంట్ కోఆర్డి నేటర్ ఎం. వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బి.రామారావు, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్య క్షులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	:	50,407
మిర్చి ఎగుమతి	:	46,994
మిర్చి నిల్వ	:	11,286

మిర్చి ధరలు

రూపాయలలో

334	9,000 - 23,500
నెం.5	13,000 - 22,000
273	12,000 - 22,000
341	9,500 - 22,500
4884	19,100 - 19,100
నాన్ ఎసి	
తేజ	9,000 - 24,500
బడిగి	9,000 - 22,500
దేవనూరు డీలక్స్	9,500 - 23,000
తాలుకాయలు	5,000 - 14,000
ఎసి	
334	9,500 - 23,000
273	20,500 - 20,500
341	19,000 - 22,500
తేజ	10,500 - 24,200
బడిగి	14,000 - 25,000
దేవనూరు డీలక్స్	21,000 - 22,000
తాలుకాయలు	5,000 - 12,000

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామ వాస్తవ్యులు లేటు జ్వవాది నాగేశ్వరరావు గారి కుమారుడు జ్వవాది పూర్ణశిత రామయ్య (ఫోన్ నెం 8008892803), లేటు యేళ్ళ గోపాలరావు గారి కుమారుడు లేటు యేళ్ళ సాంబశివరావు గారికి సంబంధించిన పెదవడ్లపూడి గ్రామ ఒకటి వార్డులో 370 చ గజలలో ఇంటి స్థలం కలదు సదరు అస్థి యెక్క ఒరిజినల్ దస్తావేజ నెంబరు 1739/2008 మంగళగిరి రిజిస్టర్ ఆఫీసు నందు రిజిస్టర్ చేయబడిన పెదవడ్లపూడి లోని శివాలయం సెంటర్ లోని జిరాక్స్ నిమిత్తం ఉపయెగించడం జరిగింది.తదుపరి పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు కలిగిన కవరు పోవటం జరిగినది. ఎవరికైనా దొరికినచో పై నెంబరుకు తెలుపగలరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన బాపట్ల జిల్లా, వేమూరు మండలం, బూతుమల్లి గ్రామము, డోరు నెం.14-70, కాపురస్తులు అల్లంనేని వెంకటేశ్వరరావు గారి కుమారుడు అల్లంనేని నాగేశ్వరరావు నుండి సంజాయిషి పొంది యావన్మందికి తెలియజేయునదేమనగా....

అల్లంనేని వెంకట్రామయ్య గారి కుమారుడు అల్లంనేని వెంకటేశ్వరరావు ది.17-07-1995న దస్తావేజు నెం.547/1995గా శ్రీ చిగురుపాటి వెంకటసుబ్బయ్య గారి కుమారుడు డా॥ చిగురుపాటి నాగేశ్వరరావుగారు వలన దస్తావేజు దాఖల ఆస్తిని రిజిష్టరు చేయించుకొని యున్నారు. నా క్లయింటు అయిన అల్లంనేని వెంకటేశ్వరరావు గారి కుమారుడు అల్లంనేని నాగేశ్వరరావు, సదరు దస్తావేజును తేది: 08-06-2023న విశదల గ్రామము నుండి మేడికొండూరు లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద లోను పొందుటకు సదరు దస్తావేజు యొక్క ఒరిజినలును మరియు ఇతర నకలులను, చేతి సంచీనందు ఉంచి తీసుకొని ద్విచక్ర వాహనము పై బ్యాంకు వద్దకు వచ్చి చూడగా చేతి సంచి పోయినది. తిరిగి మరల అదే మార్గములో వెదకి చూడగా మరియు అక్కడి వారిని విచారించగా సదరు చేతి సంచి దొరకలేదు. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది తెలిపిన చిరునామాకు గాని మా క్లయింటుకు గాని ఇవ్వవలసినదిగా కోరుచున్నాను, అట్టివారికి తగిన పారితోషికము ఇవ్వబడును. సదరు దస్తావేజు ను ఎవరైనా అన్యాక్రాంతము చేసినయడల, సదరు లావాదేవీలు, సదరు దస్తావేజు ను గాని నా క్లయింటును గాని బైండు చేయజాలవు. అట్టివారి పై తగు సివిల్, మరియు క్రిమినల్ చర్యలు తీసుకొన బడునని ఇందుమూలముగా తెలియచేయుచున్నాను.

ఇట్లు
గంగరాజు జగదీశ చంద్రబాబు, న్యాయవాది,
డోరు నెం.5-50-24A, 6/14 బ్రాడీపేట,
గుంటూరు. సెల్.నెం.9490450566

మహారాజశ్రీ తెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 326/2020

బిట్వీన్
Danala Raja Rao .... వాది
ఎదిరి
Ravuri Avamma and others... ప్రతివాదులు
To,
D8 : Ravuri Sujatha, D/o Late Anjaiah, Door No. 20-26-30, Chinaravuru, Tenali, Guntur Dist.

పై నెంబరు దావాలో మీకు శ్రీ కోర్టుద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది. 30-6-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారిఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా: 30-6-2023

జంపని ఆదినారయణ,
వాది తరపు అడ్వకేట్,
తెనాలి.
సెల్ : 85550 26628

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
ఓ.యస్.నెం.127/2022

కెనరా బ్యాంకు(పూర్వం సిండికేట్ బ్యాంక్).
ములుకుదురు బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్
సీనియర్ మేనేజరు, ములుకుదురు గ్రామము,
పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా.
...పిటీషనర్/వాది

ఎదిరి

1.గేరా కృపమ్మ(డైడ్)
2.తురుమెళ్ళ సుధారాణి, భర్త:విజయకుమార్, హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, చర్చిరోడ్, పాతపొన్నూరు, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా. ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు.

టు
2వ ప్రతివాది
తురుమెళ్ల సుధారాణి, భర్త:విజయకుమార్, హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం, చర్చిరోడ్, పాతపొన్నూరు, పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.

పై నంబరుగల దావాలో వాది, ప్రతివాదుల నుండి లోను బాకీవసూలు నిమిత్తమై దావా దాఖలు చేయగా సదరు దావాలో వాది ప్రతివాదులకుగాను శ్రీ కోర్టువారి ద్వారా నోటీసులు పంపినను 2వ ప్రతివాది గ్రామములో వుండి కూడా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున సదరు 2వ ప్రతివాది పై శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ సర్వీసెస్/ పేపరు పబ్లికేషన్ ద్వారా తెలియచేయమని ది.22-06-2023 కి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం 10-30 గం॥లకు పైకోర్టువారి ఎదుట మీరు స్వయముగా గాని, లేదా న్యాయవాది ద్వారాగాని హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలయును. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షంలో తీర్మానించబడును.

వాయిదా తేది:22-06-2023

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

పొన్నూరు,
తేది.14-06-2023.

ఇట్లు
దేవరపల్లి కోటేశ్వరరావు,బి.ఎ., ఎల్.ఎల్.బి.,
న్యాయవాది,
పొన్నూరు-522124
సెల్.నెం.9347073492



యడ్లపాడులో జెడ్‌పిలో ఇంటర్ తరగతులు

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని జెడ్‌పి పాఠశాలలో బాలికల జూనియర్ కాలేజీని ప్రారంభించినట్లు హెచ్‌ఎం విజయభారతి తెలిపారు. ఈ మేరకు పాఠశాలలో బుధవారం విలేకర్లతో మాట్లాడారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో ఈ విద్యాసంవత్సరం నుండే చేరొచ్చని, ఇందుకుగాను ఇప్పటికే ఏడుగురు సీనియర్ అధ్యాపకులను నిమించామని చెప్పారు. ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉంటుందని, ప్రాక్టికల్స్ సదుపాయమూ కల్పిస్తున్నామని తెలిపారు. ఫీజులేమీ ఉండవని, విద్యార్థినులు బస్‌పాస్ ద్వారా ఉచితంగా ప్రయాణించొచ్చని చెప్పారు. ఇంటర్ విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటర్‌లో ప్రవేశం, ఇతర వివరాలకు సుధీర్ : 9989203686 ఫోన్ నంబర్‌కు సందప్రించాలని సూచించారు. సమావేశంలో సీనియర్ ఉపాధ్యాయిని జి.శివపార్వతి, ఇంటర్ తరగతుల ఇన్‌ఛార్జి పి.సుధీర్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే డబ్బులు తీసుకోలేదు'

ప్రజాశక్తి - వినుకొండ



బొల్లాపల్లి మండలం షిఫ్ట్ ఆపరేటర్ పోస్టుల నియామకంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు డబ్బులేమీ తీసుకోలేదని చక్రాయపాలేనికి చెందిన మూడవత్ కోటానాయక్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 12వ తేదీన జంగాలపల్లి వద్ద ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నాయకుల సమావేశంలో తాను చేసిన ఆరోపణలను వెనక్కు తీసుకుంటున్నట్లు తెలిపారు. షిఫ్ట్ ఆపరేటర్ అంశంలో చేసిన ఆరోపణలు నిజం కాదని, షిఫ్ట్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న రాజునాయక్ స్వగ్రామం చక్రాయపాలెం కాగా అతని తల్లిదండ్రులు చిలకలూరిపేటలో నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు.



సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎఓ శ్రీధర్ రెడ్డి

సిసిఆర్‌సి కార్డులపై అవగాహన కల్పించండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పంట సాగు హక్కు దారుల పత్రాలపై రైతులకు, కౌలు రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ సిబ్బందిని మండల వ్యవసాయ అధికారి ఎస్.శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. గ్రామ వ్యవసాయ ఉద్యాన సహాయకులతో సత్తెనపల్లి ఎన్ఎస్‌పి గెస్ట్‌హౌస్‌లో ఆయన బుధవారం సమీక్షించారు. అన్ని రైతుభరోసా కేంద్రాల్లో రైతులు పిఎం కిసాన్‌కు సంబంధించి ఇకెవైసి చేయించుకోవాలని, ఇందుకు రైతులను సిబ్బంది ప్రోత్సహించాలని చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో సిద్ధంగా పెట్టాలని, పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగా రైతులకు సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రతిరైతు భరోసా కేంద్రంలో 25 మట్టి నమూనాలు సేకరించి వాటి నాణ్యత ఫలితాలు రైతులకు అందచేయాలని సూచించారు.

'కలెక్టర్ ఫిల్లింగ్ స్టేషన్'కు శంకుస్థాపన



జెసితో కలిసి శంకుస్థాపన చేస్తున్న కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లాలో రెవెన్యూ జనరేషన్ మోడ్‌తో కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఐఓసీఎల్ పెట్రోల్ బంకు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. కలెక్టరేట్ ప్రాంగణం వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ పెట్రోలు బంకుకు జెసి ఎ.శ్యాంప్రసాద్‌తో కలిసి కలెక్టర్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టర్ ఫిల్లింగ్ స్టేషన్ పేరుతో పెట్రోల్ బంకును ఏర్పాటు చేయనున్నామని, జిల్లా యంత్రాంగానికి స్వయంగా నిధులు సమకూర్చుకునే విధంగా ఈ పెట్రోల్ బంకును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. వచ్చిన ఆదాయాన్ని జిల్లా అవసరాల కోసం, కలెక్టరేట్, ఇతర ప్రభుత్వ కార్యాలయాల అభివృద్ధి కోసం వినియోగిస్తామన్నారు. గతంలో తాను జాయింట్ కలెక్టర్‌గా, శ్రీకాకుళం, సీతంపేట వద్ద ఐటిడిఎ ప్రాజెక్టు అధికారిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో సీతంపేటలో పెట్రోల్ బంకును ఏర్పాటుచేసి విజయవంతంగా నిర్వహించి, ఆదాయాన్ని కార్యాలయాల అవసరాల కోసం వినియోగించినట్లు గుర్తు చేశారు. రెండు నెలలలో పెట్రోల్ బంక్ అందుబాటులో వస్తుందని, స్థానిక ప్రజలు, ప్రభుత్వ అధికారులు పెట్రోల్ బంక్ సేవలు సద్వినియోగం చేసుకొని మరింత రెవెన్యూ ఉత్పత్తి అయ్యేలా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ వినాయకం, ఆర్‌డిఒ ఎం.శేషిరెడ్డి, తహశీల్దార్ రమణ నాయక్, డిఆర్‌డిఎ పీడీ బాలునాయక్, ఐఒసిఎల్ కార్పొరేషన్ డివిజనల్ మేనేజర్ అనిల్‌కుమార్, పాల్గొన్నారు.

నవోదయాన్ని సద్వినియోగం చేసుకోండి

చదువుకొని ఎటువంటి అవకాశాలు దక్కని నిరుద్యోగ యువతి యువకులు ప్రతినెలా 14న నిర్వహిస్తున్న నవోదయం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో బుధవారం నవోదయం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 246 మంది ఎస్సీ, ఎస్టీలు ఉద్యోగాలు, వ్యాపార రుణాల కోసం దరఖాస్తులను అందజేశారు. ఉద్యోగాల కోసం 20 మంది, రుణాల కోసం 226 మంది దరఖాస్తులను సమర్పించినట్లు నవోదయం నోడల్ అధికారి సంజీవరావు పేర్కొన్నారు. దరఖాస్తుల్లో ఎక్కువగా చిరు వ్యాపారులు, పశువుల రుణాలు, వాహనాలు, పలు వ్యాపారాలకు సంబంధించి చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో ఐదుగురికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖాధికారి వెంకటేశ్వరరావు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎడిసి కృష్ణకుమార్ నాయక్, కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

పరిశుభ్రమైన సత్తెనపల్లి కోసం కృషి చేద్దాం

డస్ట్ బిన్నుల పంపిణీలో మంత్రి రాంబాబు



మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పారిశుధ్యం నిరంతర ప్రక్రియ అని, ఇళ్లు, సామూహిక ప్రాంతాల నుంచి వస్తున్న వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరుచేసి పున: వినియోగించడం ద్వారా ఆదాయ వనరుల సమకూర్చుకోవచ్చని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో డస్ట్ బిన్ల పంపిణీలో బుధవారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమానికి చలంచర్ల సాంబశివరావు అధ్యక్షత వహించగా మంత్రి మాట్లాడుతూ వ్యర్థాలను సమగ్రంగా నిర్వహించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. తద్వారా వ్యాధుల నివారణే కాకుండా, మున్సిపాలిటీకి, వ్యక్తిగతంగా కుటుంబాలకు కూడా ఆదాయం, ఆరోగ్యం లభిస్తాయని చెప్పారు. వ్యర్థాలలో తడి–పొడిగా వేరు చేసే విధానంపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పరిశుభ్రమైన సత్తెనపల్లిని నిర్మించేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రతి ఇంటికి రెండు డస్ట్ బిల్లు చొప్పున 670 ఇళ్లకు వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.షమ్మి, వైస్ చైర్మన్ కోటేశ్వరావు నాయక్, వైసిపి పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు, కౌన్సిలర్లు అచ్యుత శివప్రసాద్, కె.రవి పాల్గొన్నారు.

మళ్లీ గెలుపు వైసిపిదే

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పటిష్టమైన వ్యవస్థ కలిగిన వైసిపికి రానున్న ఎన్నికల్లోనూ విజయం ఖాయమని మంత్రి రాంబాబు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో సచివాలయ కన్వీనర్లతో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికలకు 9 నెలలే ఉందని, పార్టీ శ్రేణులు, సచివాలయం కన్వీనర్లు వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేయాలని చెప్పారు. ఈ నాలుగేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంలో కన్వీనర్లు పాత్ర కీలకమని అన్నారు.



విద్యారంగాన్ని విచ్ఛిన్నం చేసిన జగన్

- అనేక మాఫియాలతో రూ.కోట్లు కొల్లగొడుతున్న ఎమ్మెల్యే
- టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

వైసిపి పాలనలో విద్యారంగాన్ని జగన్‌మోహన్‌రెడ్డి విచ్ఛిన్నం చేశారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో పదో తరగతి ఉత్తీర్ణత 93 శాతం ఉంటే ఇప్పుడు 62 శాతానికి పడిపోయిందని, ఆంగ్ల భాషపై మోజుతో మాతృభాషకు తూట్లు పొడుతున్నారని అన్నారు. పాఠశాలల విలీనం వల్ల రాష్ట్రంలో 3 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమయ్యారని, విదేశీ విద్యను నిర్వీర్యం చేశారని అన్నారు. అమ్మ ఒడి పథకంతో రూ.19616 కోట్లు ఇచ్చి నాన్న బుడ్డి పథకం ద్వారా రూ.66,412 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా 56890 మంది టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే ఇక్క డీఎస్సీ కూడా ఇవ్వలేదన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పొలిటికల్ రియల్ ఎస్టేట్, బియ్యం, మద్యం, ఇసుక తదితర మాఫియాలు చేస్తూ కోట్లు కొల్లగొడుతున్నారని ఆరోపించారు. 'భూముల కొనుగోలులో ముందుగా నీ మూటలు పంపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ నీ అనుచరులకు పర్సంటేజీలు చెల్లించి కోట్ల రూపాయల కొల్లగొడుతున్నావు' అని వ్యాఖ్యానించారు. బెల్ట్ షాపులు ద్వారా మద్యం విక్రయాలు చేయిస్తూ పర్సంటేజీలు దోచుకుంటున్నారని, ప్రతి పనికి 'బి' టాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపించారు. టిఎస్ఎన్ఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో రూ.2 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు ఎం.శివప్రసాద్, ఆయుబ్ ఖాన్, ఎం.మురళీకృష్ణ యాదవ్, కె.హనుమంతరావు, వి.ప్రశాంత్, ఎన్.కిషోర్, కరీం పాల్గొన్నారు.

జూడో రాష్ట్రస్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - నరసరావుపేట

తిరుపతి జిల్లాలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో జరిగే అంతర్ జిల్లాల జూడో ఛాంపియన్ షిప్ పోటీలకు పల్నాడు జట్టును ఎంపిక చేసినట్లు పల్నాడు జిల్లా జూడో అసోసియేషన్ కార్యదర్శి జి.సాయిరాం బుధవారం తెలిపారు. స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో ఇప్పటికే శిక్షణ పొందిన పల్నాడుకు చెందిన 45 మంది బాల, బాలికలకు బుధవారం పోటీలు నిర్వహించి ఐదుగురు బాలలు, ఇద్దరు బాలికలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశామని చెప్పారు. 50 కిలోలలోపు విభాగంలో టి.వెంకటేష్, 55 కిలోల విభాగంలో షేక్ అమీర్ బాష, 60 కిలోల లోపు విభాగంలో సిహెచ్ యశ్వంత్‌రెడ్డి, 73 కిలోల లోపు విభాగంలో ఎమ్‌డి సాదిక్, 81 కిలోల లోపు విభాగంలో జెవిఎ సంజీవ్ ఎంపికయ్యారు. బాలికల్లో 48 కిలోల విభాగంలో పి.హిమ హర్షవర్ధిని, 70 కిలోల లోపు విభాగంలో ఎమ్‌డి అబ్రా ఎంపికయ్యారు. వీరిని సంస్థ చైర్మన్ డాక్టర్ కె.చంద్రశేఖర్‌రెడ్డి, లలిత హాస్పిటల్స్ వైస్ చైర్మన్ ఎస్‌ఎం కమల్ బాష, సీఈఓ పి.రాంబాబు అభినందించారు. కార్యక్రమంలో జూడో అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.సునీత, సహాయ అధ్యక్షులు ఓ.శివకృష్ణ, ట్రెజరర్ షేక్ సుభాని, ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్రి, ఎన్ఐఎస్ కోచ్ ఎస్.శిరీష పాల్గొన్నారు.



యువతకు చేగువేరా స్ఫూర్తి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచంలో ఎక్కడ అన్యాయం జరిగినా స్పందించటానికి సిద్ధంగా ఉండు అని చెప్పిన చేగువేరా స్ఫూర్తితో యువత ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పూర్వ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కె.నళినీకాంత్, ఈమని అప్పారావు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బ్రాడీపేటలోని ఎస్‌ఎఫ్‌ఐ కార్యాలయంలో సంఘం నగర కార్యదర్శి షేక్.సమీర్ అధ్యక్షతన చేగువేరా 95వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఈమని అప్పారావు, ఇతర నాయకులు చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా చేగువేరా పెద్ద ఎత్తున పోరాడారన్నారు. ప్రపంచ మానవాళి సంక్షేమాన్ని కోరుకున్నారని తెలిపారు. క్యూబాలో కార్మిక రాజ్యం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారన్నారు. చేగువేరా ప్రాభవాన్ని చూసి భయపడిన అమెరికా, బొలీవియా యుద్ధంలో పట్టుబడిన చేగువేరాను యుద్ధ ఖైదీగా చేయాల్సి ఉండగా, అమానవీయంగా కాల్చి చంపేశారన్నారు. ఇప్పటికీ ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.


నివాళులర్పిస్తున్న నాయకులు కె నళినికాంత్, ఈమని అప్పారావు తదితరులు

నగరంలో అందుబాటులోకి ఈ-ఆటోలు

ప్రజాశక్తి-గుంటూరు

క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఈ-ఆటోల ద్వారా స్వచ్ఛ గుంటూరు సాదిద్దామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరానికి కేటాయించిన 220 ఈ-ఆటోలను బుధవారం నగర మేయర్, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, కార్పొరేటర్లు ప్రారంభించి ప్రజారోగ్య కార్మికులకు అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్-స్వచ్ఛ గుంటూరు సాకారానికి సిఎం నగరానికి అధిక సంఖ్యలో ఈ-ఆటోలను కేటాయించారన్నారు. నగరంలోని 206 వార్డ్ సచివాలయాల పరిధిలో ఇక నుండి ఈ-ఆటోల ద్వారా ఇంటింటి చెత్త సేకరణ జరుగుతుందని, ఆటోల ద్వారా సేకరణ చేసిన వ్యర్ధాలను నగరంలో 4 ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గార్బేజ్ ట్రాన్సిస్ట్ స్టేషన్ (జిటిఎస్)లకు తరలిస్తారన్నారు. జిటిఎస్‌ల నుండి పొడి, మిక్స్ వ్యర్ధాలను జిందాల్ ప్లాంట్‌కు, తడి వ్యర్ధాలను నగరపాలక సంస్థ ప్రాసెసింగ్ సెంటర్లకు తరలిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ-ఆటోల ద్వారా జిఎంసికి ఆయిల్ వినియోగం తగ్గడంతో పాటు వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. నగరంలోని ఒక్కో సచివాలయానికి ఒక ఈ-ఆటో అందుబాటులోకి రావడం వలన మెరుగైన పారిశుధ్య సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇంచార్జ్లు, అధ్యక్షులు, ప్రజారోగ్య అధికారులు పాల్గొన్నారు.



ఈ-ఆటోలను ప్రారంభిస్తున్న మేయర్, కార్పొరేటర్లు

మెయిన్ రోడ్డు విస్తరణ పనుల జాప్యంపై కమిషనర్ అసహనం

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా రోడ్ల విస్తరణ పనులు వేగంగా చేపట్టాలని, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో పనులు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో పట్టణ ప్రణాలిక, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్ల విస్తరణ పనులు ఎక్కువ కాలం సాగితే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారని, ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రదానంగా ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు విస్తరణ పనుల పురోగతిపై అసహనం వ్యక్తం చేసి, తక్షణం అదనపు ప్లానింగ్ కార్యదర్శులను ఏర్పాటు చేసుకొని పనులను వేగంగా చేపట్టాలన్నారు. రానున్న వర్షాకాలం లోపు పనులు పూర్తి చేయకుంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని, విస్తరణ జరిగిన ప్రాంతాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు మంజూరు చేయాల్సిన టిడిఆర్ బాండ్లు, ఇంకా కొన్ని ప్రాంతాల్లో ఇవ్వలేదని, వాటిని వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బకాయిలు చెల్లించకుండా మీడియా సంస్థలు బోర్డ్ ల మీద యాడ్స్ పబ్లిష్ చేసుకుంటున్నారని, బకాయిల యాక్షన్ ప్లాన్ చేపట్టాలని, బకాయిలు చెల్లించని బోర్డ్ లను వెంటనే తొలగించాలని సిటి ప్లానర్ కు స్పష్టం చేశారు. బకాయిల వసూళ్లకు ప్రణాళిక అధికారులకు రోజువారి లక్ష్యాన్ని కేటాయించాలన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏసిపిలు బాబురావు, అజయ్ కుమార్, డిఈఈ రమేష్ బాబు, టిపిఎస్‌లు, ఏఈ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

సచివాలయాల ఉద్యోగులకు నేడు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన కౌన్సెలింగ్ గురువారం ఉదయం 11 గంటలకు గుంటూరులోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి తెలిపారు. మహిళా పోలీసులకు పోలీసు కల్యాణ మండపం, విఆర్‌వోలకు కలెక్టరేట్‌లోని డిఆర్‌సి హాలు, గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని వార్డు అడ్మిన్, ఎన్విరాన్‌మెంట్, శానిటేషన్, సంక్షేమ, విద్యాశాఖకు సంబంధించిన ఉద్యోగులకు వెంకటేశ్వర విజ్ఞానమందిరంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు జెడ్‌పి కాంపౌండ్, సర్వేయర్సుకు కలెక్టరేట్, ఎఎన్‌ఎంలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం, పంచాయతీ కార్యదర్శులకు జిల్లా పరిషత్‌లో, సంక్షేమ, విద్యాశాఖకు చెందిన ఉద్యోగులకు పరివర్తన్ భవన్‌లో కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు.


నివాళులర్పిస్తున్న పాశం రామారావు, చంగయ్య తదితరులు

సిపిఎం అభిమాని భారతి కన్నుమూత

పలువురు నివాళులు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సభ్యులు, పూర్వ సిపిఎం శాఖా కార్యదర్శి వల్లభాపురం సాంబశివరావు భార్య భారతి (75) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయానికి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎస్‌ఎస్ చంగయ్య, నాయకులు జెవి రాఘవులు, మొసలి పకీరయ్య, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, ఉద్దంటి దుర్గారావు, సీతారామాంజనేయులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు బారతి మహిళా సంఘంలో గ్రామ స్థాయిలో సేవలందించారన్నారు. సిపిఎం, ప్రజాసంఘాల కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారని, కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యేట్లు చూసేవారని కొనియాడారు.



ప్రభుత్వాసుపత్రిని పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

రక్తదానంపై అవగాహన కార్యక్రమంలో కెవిఎస్ సాయిప్రసాద్

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ రక్త దాన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం మంగళగిరి పట్టణంలోని విజెపి అండ్ డి ఎల్ బి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి శాఖ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన కార్యక్రమం ప్రజారోగ్య వేదిక మంగళగిరి శాఖ కార్యదర్శి ఏ జయరాజు అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన పలువురు ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. ఆరోగ్యకరంగా ఉన్న యువతీ యువకులు ఎలాంటి భయాందోళన గురికాకుండా రక్తదానం చేయవచ్చునని అన్నారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి చేయాలని ప్రజా ఆరోగ్య వేదిక ఆధ్వర్యంలో పోరాటం చేసి రూ.40 లక్షలు గత ప్రభుత్వంలో నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిని అభివృద్ధి చేయడానికి అధికార పార్టీ కృషి చేయడం లేదని అన్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారి కే మోహన్ రావు 52 సార్లు రక్తదానం చేశానని తెలిపారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు మాజేటి వంశీకృష్ణ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి యువతీ యువకులు ముందుకు రావాలని కోరారు. ఈనెల 21వ తేదీన మంగళగిరిలో జరిగే రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం 52 సార్లు రక్తదానం చేసిన రిటైర్డ్ పోలీస్ అధికారి కే మోహన్ రావును ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ వివి ప్రసాద్, డి శ్రీనివాసరావు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు ఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. కాగా పట్నంలోని ఎస్ ఎల్ ఎం చైతన్య హై స్కూల్‌లో యాజమాన్యం ఎస్ బాలకృష్ణ ఆధ్వర్యంలో 52 సార్లు రక్తదానం చేసిన రిటైర్డ్ పోలీస్ అధికారి కె మోహన్ రావును స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఆర్‌విఆర్ అండ్ జెసి విద్యార్థులు, అధ్యాపకులు

ఆర్‌విఆర్ అండ్ జెసిలో రక్తదాతల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

రక్తదానం ప్రాణదానంతో సమానం అని, 2004 సంవత్సరం నుంచి ఇప్పటి దాకా 9వేల మందికిపైగా తమ కళాశాల విద్యార్థులు రక్తదానంలో పాల్గొనటం అభినందనీయమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కళాశాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ అందరిచేత రక్తదానంపై చైతన్యం నింపేందుకు, రక్తదానం చేసేందుకు ముందు వచ్చేందుకు ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కాలేజి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణ ప్రసాద్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, డీన్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

చిప్స్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ఐపిఎయస్‌ఎఫ్ చిప్స్ చాప్టర్ సంయుక్తంగా రమేష్ హాస్పిటల్స్ వారి సహకారంతో ప్రపంచ రక్తదానం దినోత్సవం సందర్భంగా కాలేజి ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర, రమేష్ హాస్పిటల్స్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత, రమేష్ హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.నీలిమ పర్యవేక్షించారు. విద్యార్థులకు ముందుగా రక్తదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రక్తదానం వెలకట్టలేనిదని, దాని వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని, రక్తదానం వల్ల ప్రాణాలను కాపాడుకోవచ్చని డాక్టర్ మమత అన్నారు.



రక్తదానం చేసిన విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్



మాట్లాడుతున్న సుధాకర్‌రావ్

సరికొత్త ఆవిష్కరణలకు విస్తృత అవకాశాలు

ప్రజాశక్తి-గుంటూరు :విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో సరికొత్త ఆవిష్కరణలు రూపొందించడానికి ఎన్నో అవకాశాలున్నాయని యూఎస్‌ఏలోని రావూస్ కన్సల్టంట్స్ ప్రెసిడెంట్, సీఈవో, ఐఈఈఈ లైఫ్ ఫెల్లో డాక్టర్ సుధాకర్‌రావ్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్శిటీలోని స్కూల్ ఆఫ్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగంలోని ఈసీఈ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వైర్‌లెస్ కమ్యూనికేషన్స్ అండ్ యాంటినా టెక్నాలజీస్ ఫర్ స్పేస్, ఏయిర్ అండ్ గ్రౌండ్ అప్లికేషన్స్' అనే అంశంపై బుధవారం అంతర్జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించారు. వర్క్‌షాప్‌లో డాక్టర్ సుధాకర్‌రావ్ మాట్లాడుతూ ఆవిష్కరణ అనేది ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు దినచర్యగా ఉండాలని, ప్రతి విద్యార్థి లెర్నింగ్, అప్లై, డెవలప్, ఇన్నోవేట్, లీడ్ చేసే వంటి ఐదు గుణాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. సిస్టమ్స్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, మెకానికల్, టెస్ట్ అండ్ కస్టమర్ అండర్‌స్టాడింగ్ వంటి క్రిటికల్ స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. అవుట్‌సైడ్ ఆఫ్ ద బాక్స్ ఆలోచించి కాన్సెప్ట్‌లను డెవలప్ చేయాలన్నారు. పులివెందుల జేఎన్‌టీయూఏలోని ఈసీఈ హెడ్ ప్రొఫెసర్ రమణా రెడ్డి మాట్లాడుతూ మూసధోరణిలో కాకుండా సులువైన పద్ధతిలో విద్యార్థులు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, వివిధ యూనివర్సిటీల నుంచి అధ్యాపకులు పాల్గొన్నారు.

యంత్రపరికరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - నూజెండ్ల



వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం ద్వారా అంద జేసిన యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకునేలా రైతులను చైతన్య పరచాలని మండల వ్యవసాయ అధికారి షేక్ సుగుణాబేగం తెలిపారు. మండల కేంద్రమైన నూజెండ్ల రైతు భరోసా కేంద్రంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయ కులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యంత్ర సేవా పథకం కింద రైతు భరోసా కేంద్రాలకు ఇచ్చిన పరికరాలు, అద్దెకు ఇచ్చిన వ్యవ సాయ పరికరాల వివ రాలను కస్టమ్ హైరింగ్ సెంటర్ యాప్‌లో నమోదు చేయా లని పేర్కొన్నారు. అదేవిధంగా మండలం లోని అన్ని ఆర్బీకేల పరిధిలో 941 మట్టి నమూ నాలు సేక రించి, సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కి పంపుతున్నట్లు తెలిపారు. ఖరీఫ్ సాగుకు మండలంలోని 15 ఆర్బీకేలలో 50 శాతం రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేసేం దుకు జీలుగా, జనుము, పిల్లి పెసర విత్తనాలు అందు బాటులో ఉన్నాయన్నారు. కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఎల్.ఎలీషా పాల్గొన్నారు.



అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ చేయూత

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళలో సంభవించిన అగ్నిప్రమాద బాధితులు గుంజి చిన్న పెరమ్మ, గుంజి అక్కిలి శివ ప్రసాద్ లనురెడ్ క్రాస్ సొసైటీ. జిల్లా చైర్మన్ డాక్టర్ కం జుల జగన్ మోహన్ రెడ్డి మేనేజింగ్ కమిటీ సభ్యులు బుధ వారం పరామర్శించారు. ఆనంతరం బాధితులకు వంట పాత్ర లు, దుప్పట్లు, టార్పాలిన్స్, హైజీన్ కిట్స్, నిత్యవసర వస్తు సామాగ్రిని అందజేశారు. తహశీల్దార్ సురేష్ నాయక్, ఆర్.ఐ ఆదినారాయణ, రెడ్ క్రాస్ సత్తెనపల్లి చైర్మన్ ఆర్. చంద్రశేఖర్, కె.శ్రీవెంకటరత్నం, డి.సాంబశివరావు, పుల్లారెడ్డి పాల్గొన్నారు.



జర్నలిస్టు కుటుంబానికి 'ప్రత్తిపాటి' చేయూత

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చిలకలూరిపేట 36వ వార్డులో ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి ప్రత్తిపాటి ఫౌండేషన్ అండగా నిలి చింది. మూడ్రోజుల క్రితం గుండెపోటుతో సీనియర్ జర్న లిస్టు వెంకటేశ్వర్లు మరణించారు. మాజీ మంత్రి, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదే శాల మేరకు పాత్రికేయులు వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రత్తి పాటి ఫౌండేషన్ తరఫున రూ.20 వేల ఆర్థిక సాయాన్ని బుధవారం అందించారు. వెంకటేశ్వర్లు కుటుంబసభ్యులకు టిడిపి నాయకులు నగదు సాయాన్ని అందజేశారు. కార్య క్రమంలో ఏపీజేఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు డి.గోపి, 36వ వార్డు కౌన్సిలర్ ఆర్.హరిత, ఆర్.శ్రీనివాస్ (ల్యాబ్ శ్రీను), టిడిపి సీనియర్ నాయకులు ఇ.వెంకట్రావు, నియో జకవర్గ తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి పోకూరి లక్ష్మి, యూనిట్ ఇన్‌ఛార్జి అల్ల హనుమంతరావు పాల్గొన్నారు.

భూ ఆక్రమణపై విచారణ

ప్రజాశక్తి -వినుకొండ



పసుపులేరు బ్రిడ్జి సమీపంలో పరిశీలిస్తున్న అధికారులు

పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్. శివశంకర్ ఆదేశాల మేరకు పసుపులేరు బ్రిడ్జి వద్ద గల భూ ఆక్రమణపై వినుకొండ తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో రెవిన్యూ అధికారులు బుధవారం విచారణ చేపట్టారు. వినుకొండ మండలం తిమ్మాయపాలెం రెవిన్యూ పరిధిలోని మార్కాపురం రోడ్డులో గల జాతీయ రహదారి పక్కన పసుపులేరు బ్రిడ్జి సమీపంలో గల డాలర్ సిటీ వెంచర్ భూమిని అధికారులు పరిశీలించారు. వివిధ సర్వే నెంబర్లు భూమి విస్తీర్ణాన్ని సమగ్ర సర్వే చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నిమిత్తం సందర్శించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఆయా సర్వే నెంబర్లలోని భూమి సరిహద్దురాళ్లను గుర్తించినట్లు తహశీల్దార్ తెలిపారు. ఆయా భూముల్లో ఉన్న వారందరూ వారి వద్ద ఉన్న ఆధారాలతో ఈ నెల 21వ తేదీన విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. భూములకు సంబంధించిన ఆధారాలను రెవిన్యూ రికార్డులను పరిశీలించి సమగ్ర నివేదికను కలెక్టర్‌కు పంపుతామని అన్నారు.

పశుబీమాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి - నరసరావుపేట



గేదె చెవులకు ట్యాగ్ వేస్తున్న డాక్టర్ సాయి మహేష్ రెడ్డి

రొంపిచర్ల మండలంలోని కొనకంచివారిపాలెం గ్రామంలో బుధవారం డాక్టర్ వైఎస్ఆర్ పశుబీమా శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ పొనుగోటి నాసరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కర్లకుంట పశువైద్యులు డాక్టర్ సాయి మహేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వారి గేదెలకు డాక్టర్ వైఎస్ఆర్ పశు బీమా పథకం కింద బీమా చేయించుకోవాలని, అనారోగ్యంతో లేదా ప్రమాదవ శాత్తు మృతి చెందితే ప్రభుత్వ పరంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. పశు బీమా వలన కలిగే ప్రయో జనాలపై పశు పోషకులకు పశువైద్యులు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో 20 గేదెలకు బీమా చేశారు. పశుసంవ ర్ధక సహాయకుడు తోట రాము, పశు వైద్యసిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-అమరావతి



విద్యార్థికి బ్యాగ్, పుస్తకాలు అందజేస్తున్న జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ సర్దార్ హష్మి

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ,పేద కుటుంబాల పిల్లలందరూ ఉన్నత విద్య అభ్యసించేలా కృషి చేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దక్కిందని జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ సర్దార్ హష్మి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన అమరావతిలోని ముస్లిం బజార్ లోని ఉర్దూ స్కూల్లో జగనన్న విద్యా కానుకలో భాగంగా పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు,బ్యాగులు, స్కూలుకు సంబంధించిన వస్తువులను పంపిణీ చేశారు. అమరావతి మండల వైసీపీ ముస్లిం యూత్ లీడర్ షేక్. ఆదం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

టిడిపి నేతల పర్యటన

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట పట్టణంలో బుధవారం టిడిపి సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు కన్నా లక్ష్మీనారాయణ, డాక్టర్ చదలవాడ అరవింద బాబు పర్యటించారు.పలువురు టిడిపి కార్యకర్తల గృహాల్లో జరిగిన పలు శుభకార్యాలకు హాజరై ఆశీర్వదించారు.



స్థానికులతో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ, అరవిందబాబు

పెంచిన విద్యుత్‌ఛార్జీలు తగ్గించండి: కాంగ్రెస్

ప్రజాశక్తి-సత్తెనపల్లి



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల కాలంలో 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 'బాదుడురెడ్డి'గా పేరు తెచ్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ మీడియా సెల్ చైర్మన్ తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం సత్తెనపల్లి వచ్చిన ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికలలో తాను అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆ హామీని మర్చిపోయారని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో విద్యుత్ చర్చిలు ఏడుసార్లు పెంచి 17,500 కోట్ల రూపా యలు అదనపు భారం వేచారని అన్నారు. రాబోయే తొమ్మిది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ పంచమ వ్యూహం, ఆరు సూత్రాల పథ కాలతో ముందుకు పార్టీ ముందుకు పోతుందని అన్నారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చొక్కా చంద్రపాల్, పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్ పాల్, నాయకులు చిన్న గురు ,షేక్ జానీ ఖాజావలి, మాధవ్ శెట్టి వేదాద్రి, చాన్ బాషాలు పాల్గొన్నారు.

9 మంది వీఆర్వోలు బదిలీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలంలో వీఆర్వోలుగా పనిచేస్తున్న 9 మంది బదిలీ అయ్యారు.భట్లూరు వీఆర్వో వి.నాగేశ్వరరావు బెల్లంకొండ మండలం నాగిరెడ్డి పాలెంకు బదిలీ అయ్యారు. ధూళిపాళ్ల వీఆర్వో జె.కోటేశ్వరరావు క్రోసూరు మండలం అనంతవరానికి గుడిపూడి వీఆర్వో షేక్ అబ్దుల్ రజాక్ మేడికొండూరు మండలం డోకిపర్రుకు, పాకాలపాడు వీఆర్వో నరసింహారెడ్డి రెంటపాళ్ళ కు బదిలీ అయ్యారు. రెంటపాళ్ళ వీఆర్వో బి.సంధ్యా భారతి ముప్పాళ్ళ మండలం చాగంటివారిపాలెకు సత్తెనపల్లి వీఆర్వో వంశీ కృష్ణ రొంపిచర్ల మండలం మునమాకకు కందులవారి పాలెం వీఆర్వో జి.కిరణ్‌కుమార్ కొమెరపూడికు, సత్తెనపల్లి వీఆర్వో శ్రీలక్ష్మి పెదకూరపాడుకు, సత్తెనపల్లి వీఆర్వో ఎం వీర మ్మ ధూళిపాళ్లకు బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉమ్మడి గుం టూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

ఇద్దరు ఎంఇఒలు బదిలీ

ప్రజాశక్తి - రెంటచింతల

సత్తెనపల్లి డిప్యూటీ డిఈఓ పరిధిలో రెండు మండలాల ఎంఇఒలను బదిలీ చేసినట్లు డిప్యూటీ డిఇఒ వెంకటేశ్వరరావు తెలిపారు. రెంటచింతల ఎంఇఒ వెంకటేశ్వర్లను కావూరుకు, గురజాల ఎంఇఒ ప్రసాద్‌ను గుంటూరు ఉర్దూ బాలుర హైస్కూ ల్‌కు బదిలీ చేశారు. అయితే, ఆణిముత్యాలు కార్యక్రమానికి హాజరై ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేసి విధుల నుంచి రిలీవ్ కావాలని డిప్యూటీ డిఇఒ ఆదేశించారు.

బాధ్యతలు చేపట్టిన నూతన తహశీల్దార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్



సత్తెనపల్లి తహశీల్దార్‌గా సబావత్ సురేష్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నకరికల్లు తహశీల్దార్‌గా పని చేశారు. ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన కె.నగేష్ నకరి కల్లు మండలానికి బదిలీ అయ్యారు. నూతన తహశీల్దార్‌ను సిబ్బంది, విఆర్ఒలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

ప్రజాశక్తి - మాచర్ల

వ్యవసాయశాఖ మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని 5 మండ లాలలో రైతులకు అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు అందు బాటులో ఉంచినట్లు ఎడిఎ జగదీశ్వరరెడ్డి తెలిపారు. మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని రైతు భరోసా కేం ద్రాలలో పచ్చి రొట్ట విత్తనాలైన జనుము, జీలుగ విత్తనాలు అందు బాటులో ఉన్నట్లు తెలిపారు. అవసరమైన రైతులు గ్రామ రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి విత్తనాలు తీసుకోవా లన్నారు. అర్హత కల్గిన కౌలురైతులు గ్రామ విఆర్ఒ, రైతు భరోసా కేంద్రా లలోని సిబ్బందిని కలిసి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



భూసార పరీక్ష, యాంత్రీకరణపై అవగాహన

ప్రజాశక్తి-ఈపూరు

మట్టి నమూనాల పరీ క్షతో సాగులో ముందస్తు జాగ్ర త్తలు పాటించవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్ రామారావు అన్నారు. మం డలంలోని కొండ్రముట్ల రైతు భరోసా కేంద్రంలో మండలంలోని సచివాలయ గ్రామ వ్యవ సాయ సహాయకులకు వ్యవసాయ యాంత్రీకరణ, భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ సాంకేతికపరమైన విషయాలు మట్టి నమూనా సేకరణ విధానం, మట్టినమూనా సమాచారం లాంటి విషయాలను వివరించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయిలో సిబ్బంది భూసార పరీక్షల కోసం మట్టి నమూనాలను సేకరించారు. సమస్యాత్మక నేలల భూసార పరీ క్షలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. జీలుగా, జనుము, పిల్లి పెసర నువినియోగించడం ద్వారా భూసారం పెంచుకోవచ్చన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
గురువారం 15 జూన్ 2023



నేటి రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పెదనందిపాడు

గుంటూరు ఛానల్ ను పర్చూరు వరకు పొడిగించాలని కోరుతూ, భూ సేకరణకు అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం 4గంటలకు కాకుమాను విష్ణాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుందని, రైతు సంఘం ఐక్యవేదిక నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, కుర్రా హరిబాబు, కందుల శ్రీనివాస రావు, పోతినేని వేణు తెలిపారు. కొమ్మూరు, పెద్దివారిపాలెం, గార్లపాడు, కాకుమాను గ్రామాల్లో బుధవారం రైతులను కలిసి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని ప్రచారం నిర్వహిం చారు, ఐదు మండలాల్లో 50 గ్రామాలకు తాగునీరు, 50 వేల ఎకరాలకు సాగునీరు లభించే ఈ కీలక ప్రాజెక్టు పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు, రేపు జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు హాజరవుతారని, ఈ సమావేశానికి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండవ సింగయ్య, పంగులూరి హరిబాబు పాల్గొన్నారు.



అవినీతి గడ్డగా మంగళగిరి : టిడిపి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలో అభివద్ధి పనులను మరిచి ఎమ్మెల్యే ఆర్కే విచ్చలవిడిగా వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడుతూ నియోజకవర్గంలో అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచాడని టీడీపీ నేతలు ఆరోపించారు. బుధవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని ఎమ్మెస్సెస్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు కాండ్రు శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబులు మాట్లాడారు. నియోజకవర్గంలో వందల కోట్ల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యే ఆర్కే శాసనసభ్యుడుగా అనర్హుడని ధ్వజమెత్తారు. మంగళగిరిని అవినీతి గడ్డగా మార్చిన ఘనత ఆర్కేకు దక్కుతుందన్నారు. ఉండవల్లి కొండను నామ మాత్రపు అనువతితో రూ.100 కోట్ల దోపిడీకీ పాల్పడినా,ఇప్పటి వరకు అధికారులు ఉండవల్లి క్వారీపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం అన్నారు. ఎమ్మెల్యే అండతో నీరుకొండలో అక్రమ మట్టి తవ్వకాలలో వాటాలు కుదరక వర్గపోరుతో సొంత పార్టీ నాయకులే విచక్షణా రహితంగా కొట్టుకున్నారని, ఈ సంఘటనలో ఎన్ని టాక్టర్లను సీజ్ చేశారు, ఎంత మందిని ఆరెస్ట్ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళగిరి డివైడర్ తొలగింపులో టెండర్ లేకుండా డివైడర్, మట్టి మాయం చేసి దోపిడికి పాల్పడ్డారు. గౌతమ బుద్ద రోడ్డు వెడల్పుపై బినామీ కాంట్రాక్ట్ తో దోపీడి చేయించింది నిజం కాదా అని పశ్నించారు. రోడ్డు వెడల్పు పేరుతో నాశిరక నిర్మాణం వల్ల ఎమ్మెల్యే ఆఫీసు ఎదుటే మళ్ళీ రోడ్డు వేయాల్సిన దుస్థితి వచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. ఆస్తుల విలువ పెంచడం కోసమే ముడుపులు తీసుకొని ఆత్మకూరులో 70కి పైగా గహాలు తొలగించింది నిజం కాదా అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేపై పలు అవినీతి ఆరోపణలు చేశారు.అక్రమ క్వారీల తవ్వకాలను ఆపకపోతే ప్రజా సంఘాలను కలుపుకొని నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షులు జి.దుర్గారావు, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.వెంకట్రావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కె.అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండల పరిధిలోని నడింపాలెంలో ఆ గ్రామ సర్పంచ్ మట్టి అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని అదే గ్రామానికి చెందిన నడింపాలెం- 1 ఎంపీటీసీ వాసి మల్ల మాణిక్యరావు, నడింపాలెం-2 పూర్ణిమ వెంకటేశ్వరరావు మండల పరిషత్ లోని ఎంపీడీవో శ్రీ రమ్యకు బుధవారం ఫిర్యాదు చేశారు. గ్రామంలో పలు చోట్ల మట్టి అక్రమ తవ్వకాలు స్వయానా గ్రామ సర్పంచ్ చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో జగనన్న కాలనీ పక్కన దాదాపు తాడిచెట్టు ఎత్తు మట్టి తవ్వకాలు చేశారని, ఇప్పుడు మరొక చోట తవ్వకాలు చేస్తూ ట్రక్కుకి రూ.1000 నుంచి రూ.1200 వసూలు చేస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొనానరు. వారిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామా చేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా గొట్టిపాడులో మట్టి అక్రమ తవ్వకాలు జరుగుతుండగా ఆ గ్రామ సర్పంచ్ ప్రత్తిపాటి మరియరాణి ఆ ప్రదేశానికి వెళ్లి వాటిని ఆపేసి అధికారులకు ఫిర్యాదు చేశారు. స్థానిక జడ్పిటిసి అక్రమ మట్టి తవ్వకాలు ఆపకపోతే రాజీనామా చేస్తానని అన్నారు. అయినా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.



ఎంపిడిఒ రమ్యకు ఫిర్యాదు చేస్తున్న నడింపాలెం ఎంపీటీసీలు

పేద విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక' ఓ వరం

ప్రజాశక్తి-తెనాలి

జగనన్న విద్యాకానుక పేద విద్యార్థులకు ఓ వరమని మున్సిపల్ చైర్పర్సన్ సయ్యద్ ఖలేదానశీం అన్నారు. స్థానిక మారీసుపేట ఎన్సిఆర్ఎం ఉన్నత పాఠశాల్లో బుధవారం విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరుసగా నాలుగేళ్ళ పాటు జెవికే కిట్లను పాఠశాలల పున: ప్రారంభం రోజునే సిఎం జగన్ నేతృత్వంలో ప్రభుత్వం అందిస్తోందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహ్మద్ బషీర్, పివి సుధారాణి, పులి భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎన్సిఆర్ఎం హైస్కూల్లో జెవికె కిట్ల పంపిణీలో చైర్పర్సన్

ఇందిరానగర్ కాలనీ ప్రైమరీ స్కూల్లో..

స్థానిక 32వ వార్డు ఇందిరానగర్ కాలనీలోని మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో నిర్వహించిన జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీలో వార్డు కౌన్సిలర్ మట్లపూడి సంధ్యారాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని సౌజన్య అధ్యక్షత వహించారు. సంధ్యారాణి మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఆక్స్ఫర్డ్ డిక్షనరీ, యూనిఫామ్స్, టై, బెల్ట్, షఉ ఒక కిట్గా ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తోందన్నారు. పాఠశాల విద్యపై ప్రభుత్వం ఎంతో బాధ్యతగా వ్యవహరిస్తోందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందిన నేపథ్యంలో తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కీర్తి, కె.బాబురావు, మట్లపూడి రాజేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలోని 15వ వార్డులోని వాసిరెడ్డి మున్సిపల్ స్కూల్లో నిర్వహించిన జెవికె కిట్ల పంపిణీలో ఆ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం.లక్ష్మినారాయణ, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ పాల్గొన్నారు.



ఇందిరానగర్ కాలనీలో ప్రైమరీ స్కూల్లో జెవికే కిట్ల పంపిణీ

నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేయండి

ప్రజాశక్తి-తెనాలి

అక్రమ మైనింగ్కు పాల్పడుతూ ప్రశ్నించిన వారిని అంతమొందించే యత్నంలో వైసిపి నేతలున్నారని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. ఈ నెల 9న కొల్లిపర మండలం పిడపర్రు గ్రామ మాజీ సర్పంచ్ వేమూరి మోహన్పై వైసిపి నేత ఎ.చంద్రారెడ్డి కొడుకు దాడి చేసిన ఘటనపై బుధవారం ఆయన డిఎస్పీ బి.జనార్ధనరావును కలిశారు. దాడి నేపథ్యాన్ని వివరించారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పీని కోరారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ అనధికారికంగా మట్టి తవ్వకాలకు పాల్పడుతున్న వైసిపి నాయకులను ప్రశ్నించిన టిడిపి నాయకుడు మోహన్పై దాడి చేయడం దారుణమన్నారు. దీనిపై పోలీసులు కూడా నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. అధికార పార్టీని అడ్డుపెట్టుకుని అక్రమాలకు పాల్పడుతున్న పార్టీ కేడర్ను అదుపు చేయాల్సిన ఎమ్మెల్యే తీరుపైనా మండి పడ్డారు. అధికార పార్టీ బెదిరింపులకు బెదిరిపోయేది లేదని 24 గంటలూ అధికార పార్టీ అక్రమాలను అడ్డుకుంటామని, అక్రమ మట్టి తవ్వకాలు, ఇసుక తరలింపులను అడ్డుకుని తీరతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి మోహన్పై దాడికి పాల్పడిన వైసిపి నేత చంద్రారెడ్డి కుమారుడు అరుణ్రెడ్డి, అతని అనుచరులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వంగా సాంబిరెడ్డి, నలుకుర్తి రమేష్, నలుకుర్తి విజయ, అత్తోట శరత్బాబు తదితరులున్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

ఈ నెల 16న కృష్ణమాదిగ రాక

కొల్లిపర మండలం పిడపర్రు గ్రామ మాజీ సర్పంచ్ వేమూరి మోహన్పై అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులు దాడి ఘటన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుల మంద కృష్ణమాదిగ ఈ నెల 16న గ్రామానికి రానున్నారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం తెలిపారు.



ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - తాడికొండ

జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తాడి కొండ మండల ఎంపీడీఓ అత్తోట దీప్తి సూచించారు. బుధవారం మండలంలోని దామరపల్లి, ఫణిధరం, బండారుపల్లి గ్రామాల్లోని జగనన్న కాలనీ లే అవుట్లను పరిశీలించారు. ఇల్ల నిర్మాణాలపై ఆరా తీశారు. సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.



క్రికెట్ కిట్ పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సీతానగరం శివాలయం సిసి టీమ్కు టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు క్రికెట్ కిట్ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. క్రీడలు జీవితంలో భాగం కావాలన్నారు. ఆటలు శరీర దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. శివాలయం సిసి టీమ్ అన్ని రకాల ఈవెంట్స్లో పాల్గొని రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.పుల్లారెడ్డి, ఎ.మురళీ, జి.సాంబశివరావు, ఎ.చెన్నయ్య, కె.సాయిచంద్, ఎస్.కిరణ్, టీమ్ సభ్యులు అంకాలరావు, ప్రశాంత్, నాని, విశ్వనాథ్, రాహుల్ పాల్గొన్నారు.



మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు కుట్టు శిక్షణతో పాటు స్వయం ఉపాధికి మార్గం చూపేం దుకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తున్నారని నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షు రాలు ఆరుద్ర భూలక్ష్మి చెప్పారు. దుగిరాల మండలానికి చెందిన మహిళలు, నిపుణుల పర్య వేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్లో నియోజకవర్గ తెలుగు మహిళలు బుధవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 14వ బ్యాచ్లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 40 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషి చేస్తున్న నారా లోకేష్కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞలు తెలిపారు. కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి టి.జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఎ.జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వి. ఆశాబాల, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత, దుగ్గిరాల మండల తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆలపాటి జానకీదేవి తదిరులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

ప్రజాశక్తి - నరసరావుపేట

బుధవారం విడుదలైన ఎపి ఈ.ఏ.పి సెట్ ఫలితాలలో తమ కలశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు పల్నాడు జిల్లాలో ప్రధమ ద్వితీయ ర్యాంకులు సాదించడం పట్ల ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థల యాజమాన్యం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎపి ఈ.ఏ.పి సెట్ ఫలితాలలో తమ విద్యార్థి జె.శైలేష్ 164 ర్యాంక్ , సయ్యద్ అఫ్రోజ్ 237 వ ర్యాంక్ సాధించి పల్నాడు జిల్లా స్థాయి ప్రథమ, ద్వితీయ ర్యాంకులు కైవసంచేసుకున్నారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ లు రాజారెడ్డి, దోగిపర్తి శ్రీనివాసరావు, కె. సాంబశివరావు, రంగారావు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతూ ఆక్స్ ఫర్డ్ విద్యా సంస్థలలో అనుభవం కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన విద్యా బోధన వలనే తమ విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. ఇటీవల విడుదలైన ఎస్.ఎస్.సి ఫలితాలలో తమ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రధమ స్థానం సాధించారని గుర్తు చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులు మాట్లాడుతూ ఇంతటి విజయం సాధించడానికి ప్రతిష్టమైన ప్రణాళిక, నిర్దిష్టమైన పరీక్ష విధానం అధ్యాపకుల, యాజమాన్యం వారి నిరంతరదీక్ష, పట్టుదలలే నిదర్శనమన్నారు.


జె.శైలేష్ (164)


జె.శైలేష్ (237)

ఎపి ఇఎపి సెట్‌లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఈఎపి సెట్-2023 ఫలితాల్లో భాష్యం విద్యార్థులు విశేష ప్రతిభ కనిబరిచారని విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు.బుధవారం ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. సిహెచ్ ఉమేష్ వరుణ్ స్టేట్ 1వ ర్యాంకు, ఎ.వెంకట శివరామ్ 6వ ర్యాంకు, వై.మణీందర్‌రెడ్డి 7వ ర్యాంకు, టి.సింధురత్నం 14వ ర్యాంకు, కె.లక్ష్మీసూర్య 33వ ర్యాంకు, ఐ.హర్షిత 47వ ర్యాంకు, పి.రూపేష్ 52వ ర్యాంకు, యు.అజయ్‌కుమార్ 60వ ర్యాంకు, యం.శ్రీవిఘ్నేష్ 64వ ర్యాంకు, బి.చరితశ్రీ 73వ ర్యాంకు, జి.చైతన్యకుమార్ 75వ ర్యాంకు సిహెచ్.కుందన్ సాయి 76వ ర్యాంకు, వి.దీపేష్ 77వ ర్యాంకు వంటి వందలోపు 13 స్టేట్ ర్యాంకులతో భాష్యం ది బెస్ట్ అని నిరూపించారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాష్యం ఐఐటి జెఈఈ అకాడమీ, మెడెక్స్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో తిరుగులేని ఫలితాలు సాధించారన్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కూడా భాష్యం విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఆయా విద్యార్థులను భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ


విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం చైర్మన్ రామకృష్ణ

నీట్-2023 ఫలితాల్లో
భాష్యం విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు

నీట్-2023 ఫలితాల్లో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఆలిండియా అత్యుత్తమ ర్యాంకులతో ఉత్తమ ప్రతిభ కనబరిచారని భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయా విద్యార్థులను భాష్యం మెయిన్ క్యాంపస్‌లో అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ భాష్యం మెడెక్స్ విద్యార్థులు పోతిన రూపేష్‌కుమార్ ఆలిండియా 38వ ర్యాంకు, గాదె వీరారెడ్డి 46వ ర్యాంకుతోపాటు 126 మంది విద్యార్థులు ఉచిత మెడికల్ సీట్లు సాధించగల ర్యాంకులు పొందటం అభినందనీయమన్నారు. ఇంతటి అద్భుత ఫలితాలకు పక్కా ప్రణాళికలతో కూడిన భాష్యం మెడి ఎయిమ్స్ ఫౌండేషన్ కరిక్యులమే కారణమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఎంసెట్ ఫలితాల్లో మ్యాట్రిక్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఎంసెట్ ఫలితాల్లో మ్యాట్రిక్స్ ఐఐటి జెఈ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చూపారని కళాశాల డైరెక్టర్ పి.ఏడుకొండలు, బి.రామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 70 మంది విద్యార్థులు ఎంసెట్ పరీక్షకు హాజరు కాగా, అందులో తాడికొండ పూర్ణ నాగఫణీంద్ర 99.73 మార్కులు సాధించి, 1354వ ర్యాంకు, పేర్ల రాజీవ్ లోచన్ 1368, చిన్నబోయిన హర్షవర్ధన్ 3009, లోహిత శనగల 3531, ప్రగడ ప్రసన్నకుమార్ 3668, చెన్నారెడ్డి ఈశ్వర్ రెడ్డి 4267, గుడి రామ్‌చరణ్ తేజ్ 4482 ర్యాంకులతో తమ విద్యార్థులు పది వేల లోపు ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను డైరెక్టర్లు అభినందించారు.

నీట్‌లో అమ్ములకు 3448 ర్యాంకు

ప్రజాశక్తి - రెంటచింతల



జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో రెంటచింతల అంబేద్కర్ కాలనీకి చెందిన గడిపర్తి అమూల్యకు ఎస్సీ కేటగిరిలో 3448 ర్యాంకు సాధించినట్లు ఎమ్మార్పీఎస్ నాయకుడు, అమూల్య తండ్రి గడిపర్తి శ్రీనివాసరావు తెలిపారు. గత సంవత్సరము నీటిలో 3126 ర్యాంకు సాధించి అమూల్య అన్న అవినాష్ గుంటూరు మెడికల్ కాలేజీలో సీటు పొంది ఎంబిబిఎస్ చదువుతున్నాడు. అన్నా చెల్లెలు ఎంబిబిఎస్ సీట్లు సాధించడం పట్ల ఎమ్మెల్సీ డొక్కా మాణిక్ వరప్రసాద్ శ్రీనివాసరావును ఫోన్ చేసి ప్రత్యేకంగా అభినందించారు. తాసిల్దార్ కే పుల్లారావు , వివేక విద్యాసంస్థ అధినేత కృష్ణారెడ్డి , ఉపాధ్యాయులు అమూల్యను అభినందించారు.

ఎన్‌ఆర్‌ఐ విద్యార్థుల విజయఢంకా

ప్రజాశక్తి-తెనాలి

జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్‌లోను, ఏవి ఈఏవి సెట్‌లో ఎన్‌ఆర్‌ఐ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారని సీఈవో సిహెచ్ ఉమామహేశ్వరరావు చెప్పారు. స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులోని కళాశాల్లో బుధవారం ఆయన మాట్లాడుతూ నీట్‌లో 720 మార్కులకు గాను జి.ఎస్.గ్రేస్ 570, ఎస్.రాజేష్ 540 మార్కులు సాధించి పట్టణంలో ప్రధమ స్థానంలో నిలిచారన్నారు. అలాగే ఏపిఈఏపిసెట్‌లో కూడా ఇంజనీరింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 911, 1425, 1880, 2162, 2531, 2612, 2714, 2824 ర్యాంకులతో పాటు ఐదువేల లోపు ర్యాంకులు సాధించిన వారు 15 మంది, పది వేలలోపుర్యాకర్లు 32 మంది, 20వేల లోపు ర్యాంకు సాధించిన వారు 62 మంది ఉన్నారన్నారు. అలాగే మెడికల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 687, 799, 1618, 1723, 1921, 2023 ర్యాంకులతో పాటు 5వేల లోపు ర్యాంకులు సాధించిన వారు 13 మంది, 10వేల లోపు 21 మంది విద్యార్థులున్నారన్నారు. నీట్, ఎంసెట్ ఫలితాల్లో ఎన్‌ఆర్‌ఐ అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.కృష్ణారెడ్డి, ఎస్.శివన్నారాయణ, మల్లేశ్వరి, పి.కిషోర్, కె.సురేష్ పాల్గొన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న సీఈవో ఉమామహేశ్వరరావు

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఇఎపి సెట్, నీట్ ఫలితాల్లో శ్రీచైతన్య గుంటూరు విద్యార్థులు ప్రతిభ చూపారని సంస్థ అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ తెలిపారు.ఇంజనీరింగ్,మెడికల్ విభాగంలోని విద్యార్థులు మద్ది నాగశ్రీ ఆదిత్య 55వ ర్యాంకు, దుగ్గిరాల విపిఆర్ సాయి మోహిత్ 64వ ర్యాంకు, నూతక్కి సాత్విక 86వ ర్యాంకు, కొంగర శ్రీ అభినవ్ 94వ ర్యాంకు సాధించారన్నారు. అలాగే పదివేల లోపు 600 ర్యాంకులు సాధించి 96 శాతంపైగా అర్హత సాధించారన్నారు. అదేవిధంగా నీట్-2023 ఫలితాలలో మద్ది నాగ శ్రీ ఆదిత్య 720 మార్కులకుగాను 695 మార్కులు, కొంగర శ్రీఅభినవ్ 691 మార్కులు, పొందూరి యస్వంత్ 690 మార్కులు, నూతక్కి సాత్విక 685 మార్కులు సాధించారన్నారు. ఆయా విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ, ఎగ్జిక్యూటివ్ ఏజియం దుర్గాప్రసాద్, డీన్ కిషోర్, డీన్ చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.


నాగశ్రీ ఆదిత్య (55 ర్యాంక్)


విపిఆర్ సాయి మోహిత్ (64)


నూతక్కి సాత్విక (86)


కొంగర శ్రీ అభినవ్ (94)

నీట్, ఎపిఇసెట్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ ఫలితాల్లో గుంటూరు నారాయణ విద్యా సంస్థలకు చెందిన పలవురు విద్యార్థులు తమ ప్రతిభను కనబర్చారు. స్థానిక చంద్రమౌళీ నగర్‌లో నారాయణ కళాశాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బుధవారం అభినందన సభ జరిగింది. విజేతలకు అకడమిక్ ఇన్‌ఛార్జి తార్నాక చంద్రశేఖర్, డిజిఎం శ్రీనివాసులు రెడ్డి, కోర్ డీన్ వీరగంధం శ్రీనివాసరావు అభినందించి పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.అఖిల భారత స్థాయిలో అత్యత్తమ ర్యాంకులు సాధించిన వారిలో వై.వెంకట సాయిశ్రీ 51వ ర్యాంకు, జి.అలేఖ్యాదేవి 55వ ర్యాంకు, వెంకట సాయి 316, మహాలక్ష్మీ భాయి 495 ర్యాంకులు సాధించారు. 500 వందల లోపు నలుగురు, రెండువేల లోపు ఏడుగురు ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల వద్ద బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.


నీట్‌లో 55 ర్యాంకు సాధించిన అలేఖ్యను అభినందిస్తున్న కళాశాల నిర్వాహకులు

ఎపిఇసెట్‌లో విద్యార్థుల ప్రతిభ : ఎపిఇసెట్ పరీక్షల్లో బుధవారం వెలువడిన ఫలితాల్లో గుంటూరు నారాయణ విద్యార్థులు పలువురు తమ ప్రతిభను చాటుకున్నారు. అగ్రికల్చరల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో అలేఖ్యదేవి 28, వై.వెంటక సాయిశ్రీ 95, కె.జ్యోతి 137, లక్ష్మీప్రసన్న 224, ధనుశ్రీ 245, శ్రీహర్షవర్ధన్ రెడ్డి 277, కీర్తి వర్షితా 304 ర్యాంకులుసాధించారు. వీరిని కళాశాల ఇన్‌చార్జి తార్నాక చంద్రశేఖర్, డిజిఎం శ్రీనివాసులు రెడ్డి అభినందించారు.

నేషనల్ షూటింగ్ పోటీల్లో ముఖేష్‌కు స్వర్ణం

ప్రజాశక్తి-గుంటూరు

నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోపాల్‌లో జరుగుతున్న కుమార్ సురేంద్రసింగ్ మెమోరియల్ నేషనల్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో బుధవారం గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ జూనియర్ విభాగంలో స్వర్ణ పతకం గెలిచాడు. 60 షాట్స్‌కు 600 పాయింట్స్‌కు గాను ముకేష్ 567 పాయింట్స్ సాధించాడు. ఇండియన్ ఆర్మీకి చెందిన ప్రద్యుమ్నసింగ్ 566 పాయింట్లతో రజత పతకం గెలవగా, మహారాష్ట్రకు చెందిన రాజ్‌వర్ధన్ అషుతోష్ పాటిల్ 559 పాయింట్లతో కాంస్యం గెలిచాడు. ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్న వారిలో కెఎల్ యూనివర్సిటీలో బి.టెక్ 2వ సంవత్సరం చదువుతున్న ముఖేష్‌కు చాంపియన్‌షిప్‌లో ఇది 4వ పతకం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తొట్టెంపూడి సలలిత్, కార్యదర్శి రాజ్‌కుమార్, కెఎల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ డీన్ హరికిషోర్, ఇండియన్ అకాడమీ ఆఫ్ షూటింగ్ స్పోర్ట్స్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు అభినందించారు.



నేడు ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-గుంటూరు: గుంటూరు నగరంలోని వివిధ కాలేజీల్లో సీనియర్ ఇంటర్ చదివి, 2023 ఏప్రిల్ 26న ప్రకటించిన ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు నేడు సాయంత్రం 5 గంటలకు బ్రాడీపేట 4/11వ లైనులోని మాస్టర్‌మైండ్స్ బాలాజీ క్యాంపస్‌లో ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు మాస్టర్‌మైండ్స్ విద్యా సంస్థల అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ తెలిపారు. బుధవారం బ్రాడీపేటలోని మెయిన్ క్యాంపస్‌లో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులు వారి గుర్తింపు కార్డు, మార్కుల జాబితా (ఇంటర్ నెట్ కాపీ) తీసుకొని రావాలన్నారు. రిజిస్ట్రేషన్ కోసం 92487 22218, 7780390139 నంబర్లలో సంప్రదించాలన్నారు. అలాగే ఇదే రోజున కావలి పట్టణంలో, విజయనగరంలో, అమలాపురంలోనూ ప్రతిభా పురస్కారాలు అందచేయనున్నట్లు చెప్పారు.

గుంటూరులో విశిష్ట హాస్పిటల్స్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు ఆటో నగర్ మెయిన్ రోడ్డు, హ్యాందాయ్ కారు షోరూమ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన విశిష్ట హాస్పిటల్స్‌ను బుధవారం ఉస్మానియా మెడికల్ కాలేజి యూరాలజీ విభాగం హెచ్‌ఒడి డాక్టర్ ఎస్.జయరామ్‌రెడ్డి, గుంటూరు ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా అత్యాధునిక వైద్య పరికరాలతో, సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేయటంలో అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా, నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, సర్వే అండ్ సెటిల్‌మెంట్ కమిషనర్ సిద్ధార్థ్ జైన్, మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, డియంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్.ప్రభావతి, గుంటూరు మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.ఉమాజ్యోతి, ఐఎంఎ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ డాక్టర్ జి.నందకిషోర్ పాల్గొన్నారు. హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ పువ్వాడ టి.రవిచందర్, డాక్టర్ యం.యస్.ఆర్ లక్ష్మి దీపిక మాట్లాడుతూ గుంటూరులో అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రజలకు వైద్యసేవలు అందించటానికి హాస్పిటల్ యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ప్రారంభిస్తున్న డాక్టర్ జయరామ్‌రెడ్డి, మద్దాళి గిరిధర్ తదితరులు